విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ తిరుపతిరెడ్డి

సీబీఎస్ఈ ఫలితాల్లో 'ఏకశిల' విద్యార్థుల ప్రతిభ

హసన్‌పర్తి, మే 13 : సీబీఎస్ఈ 10, 12 తరగతుల వార్షిక పరీక్ష ఫలితాల్లో ఏకశిల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచిన అత్యుత్తమ మార్కులు సాధించినట్లు ఆ విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాదిలో వెలువడిన ఇంటర్, స్టేట్ పదోతరగతితోపాటు సీబీఎస్ఈలోనూ తమ పాఠశాలల విద్యార్థులు రాణించడం గర్వకారణమని చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చైర్మన్‌తో పాటు డైరెక్టర్ సువిజారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణరాజ్, అధ్యాపకులు అభినందించారు.

సీబీఎస్ఈలో 'గ్రీన్‌వుడ్' విజయకేతనం

వరంగల్, మే 13 : సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. అరుణ్ బాబు 500 మార్కులకు 490, హర్షిణి 489 మార్కులు సాధించింది. 65 మంది 440 మార్కులుపైగా మార్కులు సాధించారు. కాగా, విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు చల్లా ధర్మారెడ్డి, భరద్వాజనాయుడు అభినందించారు. పాఠశాల జనరల్ మేనేజర్ ప్రభుకుమార్, అకడమిక్ ప్రిన్సిపాల్స్ నవీన్‌కుమార్, మంజులదేవి, అడ్మినిస్ట్రేటివ్ ప్రిన్సిపాల్ పవన్, సురేశ్‌కుమార్, ఫైనాన్స్ ఆఫీసర్స్ రబ్బానీ, మురళి, శ్రీకాంత్, హర్షను అభినందించారు.

అరుణ్‌బాబు(490)

హర్షిణి(489)

వర్ధన్నపేట : ఇల్లంద మార్కెట్‌లో వరదకు కొట్టుకుపోయిన ధాన్యం

భారీ వర్షం.. పంట నష్టం

శాయంపేట/చెన్నారావుపేట/ఖానాపురం/వర్ధన్నపేట, మే 13 : ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. శాయంపేటలో రెండు గంటల్లో 12 సెంటీమీటర్ల వర్షం కురిసింది. శాయంపేట, పత్తిపాక, నేరేడుపల్లి గ్రామాల్లో ఇండ్ల పైకప్పులు ఎగిరిపోయి బియ్యం, వస్తు సామగ్రి తడిసిపోయింది. మాందారిపేట, సూరంపేట, కొప్పుల, వసంతాపూర్, పత్తిపాక శాయంపేట తదితర గ్రామాల్లో చేతికొచ్చిన వరి పంట నేల వాలింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. రోడ్లపై ఆరబోసిన మక్కలు వరదకు కొట్టుకుపోయాయి. చెన్నారావుపేట మండలం తిమ్మరాయిన్‌పహాడ్ శివారులోని కొనుగోలు కేంద్రంలో యాకుబ్ అలీ, దానయ్య, యారయ్యకు చెందిన ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకుపోయింది. ఖానాపురం మండలం బుధరావుపేటలో వర్షానికి తడిసిన ధాన్యాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, బత్తిని శ్రీనివాస్, కాస ప్రవీణ్, మౌలానా, ఎల్లయ్య పాల్గొన్నారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్‌లో రైతులు ఆరబోసుకున్న ధాన్యం కుప్పలు వరద ప్రవాహానికి కొట్టుకుపోయాయి.

చెన్నారావుపేట: కొనుగోలు కేంద్రంలో నీటిలో నుంచి వడ్లను తీస్తున్న రైతులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RECRUITMENT

jobs Apply Now!

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

CHANGE OF NAME

★I, MOTILAL BANOTHU (Old Name), R/o. H.No. 2-4-678, Gokul Nagar, Hanumakonda Dist., T.S., India., have Changed my name as MOTILAL BANOTHU to MOTHILAL NAIK BANOTH (New Name), S/o. BHOJYA NAIK BANOTH, in all my Records.
NTW-00

CHANGE OF NAME

★I, GOURI BANOTHU (Old Name), R/o. H.No. 2-4-678, Gokul Nagar, Hanumakonda Dist., T.S., India., have Changed my name as GOURI BANOTHU to GOWRI BANOTH (New Name), W/o. MOTHILAL NAIK BANOTH, in all my Records.
NTW-00

CHANGE OF NAME

★I, SREENIVAS REDDY LINGALA, R/O: H.No. 1-3-84/A, Geetha Nagar, Degree College Road, Jangaon, Warangal-Jangoan-506 167. Changed My Name as SRINIVAS REDDY LINGALA, S/o. Prabhakar Reddy Lingala.
NT-327625

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ముగిసిన పోలింగ్

- ప్రశాంతంగా లోక్‌సభ ఎన్నికలు
- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు
- ఎనుమాములకు చేరిన ఈవీఎంలు

నమస్తే, నెట్‌వర్క్, మే 13 : : హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ముగిసింది. వరంగల్ కలెక్టరేట్ కంట్రోల్ రూంలోని వెబ్‌కాస్టింగ్, లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఆర్వో పీ ప్రావీణ్య, ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్‌చంద్ ఎన్నికల సరళిని పర్యవేక్షించారు. వరంగల్ తూర్పులోని ఇస్లామియా కళాశాల పోలింగ్ కేంద్రం, మహిళలతో నిర్వహిస్తున్న కిడ్డీ కూప్ పాఠశాల పోలింగ్ కేంద్రాలను ఆర్వో ప్రావీణ్య సందర్శించి అధికారులకు సూచనలు చేశారు.తూర్పు నియోజకవర్గంలో కొత్త ఓటర్లు 6,368 మంది ఓటు హక్కును వినియోగించుకుని సెల్ఫీలు దిగారు. కిడ్డీ కూప్ పాఠశాలలోని క్రిటికల్ అండ్ మోడల్ పోలింగ్ స్టేషన్‌ను ట్రైనీ ఐపీఎస్ శుభం నాగ్ సందర్శించారు. మరికొన్ని పోలింగ్ కేంద్రాలను సీపీ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు. హనుమకొండ జిల్లాలో 64.76 శాతం పోలింగ్ నమోదైంది. కాగా, పోలింగ్ సరళిని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ పరిశీలించారు. అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, వెంకట్ రెడ్డి ఉన్నారు. కాగా, నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో సాయంత్రం 5గంటల వరకు 73.01శాతం పోలింగ్ నమోదైంది. నెక్కొండ, చెన్నారావుపేట మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వేర్వేరుగా పరిశీలించారు. వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సాయంత్రం 5 గంటల వరకు 66.43శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. పుస్కోస్ పాఠశాలలో పోలింగ్ సరళిని కేంద్ర ఎన్నికల పరిశీలకురాలు బండారి స్వాగత్ రణవీర్ చంద్ పరిశీలించారు. మధ్యాహ్నం సీపీ అంబర్‌కిశోర్ ఝా పోలింగ్‌ను పరిశీలించారు. పర్వతగిరిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సతీమణి ఉషాదయాకర్‌రావు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నల్లబెల్లి జడ్పీ పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. వర్ధన్నపేటతోపాటు దౌలత్‌నగర్, వడ్లకొండ, పర్వతగిరి, ఖానాపురం మండలం బుధరావుపేట, మడికొండ పరిధి కుమ్మరిగూడెం, కాజీపేట, శాయంపేట మండలం ప్రగతి సింగారంలో ఈవీఎంలు మొరాయించాయి. కాగా, నెక్కొండ మండలం రెడ్లవాడ పోలింగ్ స్టేషన్‌లో 259వ బూత్‌లో ఈవీఎంలు మొరాయించడంతో రెండు గంటలకు పైగా ఓటింగ్ నిలిచి ఓటర్లు ఇబ్బందులు పడ్డారు.

మహిళా పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న ఆర్వో ప్రావీణ్య, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగ్

కలెక్టరేట్ కంట్రోల్ రూం నుంచి పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్, అధికారులు

ధర్మసాగర్ : కార్యకర్తలతో వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్

నెక్కొండ : విక్టరీ సింబల్‌తో మానుకోట బీఆర్ఎస్ అభ్యర్థి కవిత

నెక్కొండలో బీఆర్ఎస్ నాయకులతో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఓటు హక్కును వినియోగించుకున్న 5వ డివిజన్ నాయకులు, ప్రజలు

ఎనుమాములకు తీసుకొచ్చిన ఈవీఎంలు

రాయపర్తి: కొండూరులో యువ ఓటరుకు సత్కారం

వేలేరులో కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య

ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌డ్డి, బస్వరాజు సారయ్య, మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

ఓటేసిన ప్రముఖులు

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సోమవారం నిర్వహించగా, వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన ప్రముఖులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. తమ స్వగ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ సిక్తా పట్నాయక్, సీపీ అంబర్ కిశోర్‌ఝా, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

బావిలో దూకి వివాహిత ఆత్మహత్య

విజయ (ఫైల్)

రాయపర్తి, మే 13: మండలంలోని మొరిపిరాలకు చెందిన వివాహిత కాయితోజు విజయ(43) సోమవారం తెల్లవారుజామున గ్రామంలోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఇటీవల ఇంట్లో గొడవలతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. భర్త యాకయ్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

రిజర్వాయర్‌లో పడి ఒకరి మృతి

ధర్మసాగర్, మే 13 : ధర్మసాగర్ రిజర్వాయర్‌లో పడి వ్యక్తి మృతి చెందాడు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన వల్లెపు వెంకటేశ్ ధర్మసాగర్‌లోని తన అత్తింటికి భార్యాపిల్లలతో కలిసి వచ్చాడు. సోమవారం ఉదయం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్దకు బహిర్భూమికి కోసం వెళ్లాడు. అక్కడే ఒక్కసారిగా మూర్ఛ వచ్చి నీటిలో పడిపోయాడు. కొద్ది సేపటి క్రితం అటుగా వెళ్లి మరో వ్యక్తి అతడిని చూశాడు. అప్పటికే అతడు నీటిలో పడిమృతి చెందినట్లు గుర్తించి మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశాడు. వెంటనే కుటుంబ సభ్యులు వచ్చి అతడిని నీటిలో నుంచి బయటకు తీసి పోలీసులకు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఎంజీఎం దవాఖానకు తరలించారు.

ఖానాపురంలో చోరీ

ఖానాపురం, మే 13: మండల కేంద్రంలో ఆదివారం రాత్రి ఓ ఇంట్లో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బైరి భద్రమ్మ ఇంట్లోని ఓ గదిలో నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు లోపలికి చొరబడ్డారు. మరో గదిలో ఉన్న 5తులాల బంగారం, 40తులాల వెండి ఆభరణాలు, రూ.30వేల నగదు అపహరించారు. స్థానికంగా గంజాయి తాగే యువకులే చోరీకి పాల్పడి ఉంటారని స్థానికులు అనుమానిస్తున్నారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎన్నికల వేళ ఆర్టీసీ దోపిడీ

రూ.400 బదులు 480 వసూలు

బస్ టికెట్ చూపుతున్న భూక్యా నవీన్

నల్లబెల్లి, మే 13: పార్లమెంట్ ఎన్నికల వేళ ఆర్టీసీ బస్ చార్జీలు పెంచి దోపిడీ చేయడంపై ఓటర్లు ఆగ్రహిస్తున్నారు. మండలంలోని మూడుచెక్కలపల్లికి చెందిన భూక్య నవీన్ హైదరాబాద్ నుంచి ఓటు వేసేందుకు ఆర్టీసీ బస్సులో వచ్చాడు. హనుమకొండ వరకు గతంలో బస్‌చార్జీ రూ.400 ఉండగా, ఇప్పుడు రూ.80 పెంచి రూ.480 తీసుకున్నట్లు తెలిపాడు. బస్‌చార్జీలు భారీగా పెంచడంపై మండిపడ్డాడు.

అమెరికా నుంచి వచ్చి..

విష్ణువర్ధన్‌రెడ్డి, మాట్ల సందీప్, పెద్ది వైష్ణవిరెడ్డి

గీసుగొండ/కమలాపూర్/ నర్సంపేట రూరల్, మే 13 : ఓటు హక్కు వినియోగించుకోవడానికి అమెరికా నుంచి పలువురు తమ స్వస్థలాలకు వచ్చారు. గీసుగొండ మండలంలోని కొమ్మాల గ్రామానికి చెందిన వీరాటి విష్ణువర్ధన్‌రెడ్డి, కమలాపూర్ మండలానికి చెందిన మాట్ల సందీప్, నర్సంపేట మండలం చంద్రయ్యపల్లికి చెదిన ఎంపీటీసీ కూతురు పెద్ది వైష్ణవి అమెరికా నుంచి వచ్చి ఇక్కడ ఓటు వేశారు.

సుధీర్ కుమార్ గెలుపు ఖాయం : దాస్యం

బాపూజీనగర్‌లో ఓటరు స్లిప్పు ఇస్తున్న వినయ్‌భాస్కర్

కాజీపేట, మే 13 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు ఖాయమైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను సోమవారం పరిశీలించారు. ఓటర్లకు స్వయంగా పోలింగ్ చీటీలను రాసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వెంటనే ఉన్నారన్నారు. కేవలం ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు తేట తెల్లమైందన్నారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్ సంకు నర్సింగరావు, నార్లగిరి రమేశ్, శిరుమల్ల దశరథం, మిట్టపల్లి రవీందర్, గబ్బెట శ్రీనివాస్, తేలు సారంగపాణి, పాలగుడుల శివకుమార్, దువ్వ కనుకరాజు, బెదరికోట రంజిత్, మర్యాల కృష్ణ, సుంచు అశోక్, బస్వ యాదగిరి, మైలారం శంకర్, శృంగారపు భిక్షపతి, రఘురాం, రాంచందర్, కొండ్ర శంకర్, నరేశ్, కొంతం మల్లేశ్, మంద రాజ్‌కుమార్, అనిత, పావని, మంజుల, లత పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాల దాడి

- ఇద్దరికి తీవ్ర గాయాలు
- బాధితులకు చల్లా పరామర్శ
- దాడి చేసిన వారిని అరెస్టు చేయాలంటూ ఆందోళన

పరామర్శిస్తున్న చల్లా, రోడ్డుపై ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు,(ఇన్‌సెట్‌లో) గాయాలను చూపుతున్న రత్నాకర్‌రెడ్డి

పరకాల, మే 13 : బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారు. నాగారంలో పోలింగ్ జరుగుతున్న క్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతి రెడ్డి సాంబరెడ్డి, చిట్టిరెడ్డి రత్నాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుండెబోయిన నాగయ్య పోలింగ్ సరళిపై చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో కొంతమంది కాంగ్రెస్ శ్రేణులు కర్రలతో వారిపై దాడి చేశారు. నాగయ్య, రత్నాకర్ రెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. అనంతరం మాజీ ఎంపీటీసీ ఏరుకొండ శ్రీనివాస్ తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ పోసుకోడానికి బస్టాండ్ వద్దకు వెళ్లగా అకారణంగా అతడిపై కూడా దాడి చేసి గాయపరిచారు.

బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన..

బీఆర్ఎస్ నాయకులపై దాడి చేసి గాయపరిచిన కాంగ్రెస్ గుండాలపై కేసు నమోదు చేయాలంటూ బీఆర్ఎస్ శ్రేణులు బాధితుల కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. పోలీసులు కాంగ్రెస్‌కు సహకరిస్తున్నారని ఆరోపించారు. సుమారు అరగంట పాటు ఆందోళన చేయగా, సీఐ రవిరాజు బీఆర్ఎస్ శ్రేణులతో మాట్లాడి శాంతింపజేశారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంగ్రెస్ దాడిలో గాయపడ్డ బీఆర్ఎస్ నాయకులను పరామర్శించారు. దాడి చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులకు పోలీసులు తొత్తుగా వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు.

9మంది కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు..

బీఆర్ఎస్ నాయకులపై దాడి ఘటనలో 9మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రవిరాజు తెలిపారు. నాగారం గ్రామానికి చెందిన చిట్టిరెడ్డి రత్నాకర్ రెడ్డిపై దాడికి పాల్పడ్డ అదే గ్రామానికి చెందిన మాచబోయిన అజయ్, బొజ్జం నరేశ్, బొజ్జం సురేశ్, బాలాజీ నవీన్, కట్కూరి దేవేందర్ రెడ్డి, మాచబోయిన తిరుపతి, మాచబోయిన రాజు, మాచబోయిన రవి, ముంజాల కుమారస్వామిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆటోడ్రైవర్ ఔదార్యం.. ఓటేసిన రాజమ్మ

పోచమ్మమైదాన్, మే 13 : ఓటు వేయాలని ఆసక్తి ఉన్నప్పటికీ పోలింగ్ కేంద్రానికి వెళ్లలేని స్థితిలో ఉన్న 85 ఏళ్ల వృద్ధురాలిని ఓ ఆటోడ్రైవర్ తీసుకెళ్లి ఓటు వేయించాడు. సెకండ్ డాక్టర్స్ కాలనీకి చెందిన రాజమ్మ ఓటు వేయలేక ఎస్సారెస్పీ కెనాల్ పక్కన కూర్చుంది. దీనిపై తెలంగాణ రాజు అనే వ్యక్తి వాట్సాప్‌లో మెసేజ్ పెట్టగా, దాన్ని చూసిన ఎండీ గౌస్ తన ఆటోలో వృద్ధురాలిని దేశాయిపేటలోని 32వ పోలింగ్ బూత్‌లోకి తీసుకెళ్లి ఓటు వేశాక తిరిగి ఇంటికి తీసుకెళ్లాడు.

కేసు నమోదు కాంగ్రెస్ కుట్రే

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎస్‌డీ మసూద్

ఖిలావరంగల్, మే 13: పోలీసులు కేసు నమోదు చేయడం కాంగ్రెస్ కుట్రేనని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, డిప్యూటీ మేయర్ భర్త సయ్యద్ మసూద్ అన్నారు. చింతల్ ఆర్వోబీ కింద వాహనం పార్క్ చేసి కూర్చొని ఉండగా ఆర్ఎస్సై ఇంటర్‌సెప్టర్ వాహనంలో వచ్చి తనిఖీ చేశాడని, స్టేషన్‌కు తీసుకెళ్లి సుమారు ఐదు గంటలు పాటు కూర్చోబెట్టి డబ్బులు పంపిణీ చేసినట్లు తప్పుడు కేసు పెట్టారని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం రూ.50వేల నగదు ఉంటేనే కేసు నమోదు చేయాలని, తక్కువ ఉన్నప్పటికీ కేసు నమోదు చేశారని తెలిపారు. చింతల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆదరణ చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్ర పూరితంగా వ్యవహరించారని తెలిపారు. కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, మరుపల్ల రవి, సిద్దం రాజుతోపాటు బీజేపీ నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి మసూద్‌ను పరామర్శించారు.

ఓటు వేస్తూ ఫొటో తీసిన వ్యక్తి

సోషల్ మీడియాలో వైరల్

ఎన్నికల అధికారితో వాగ్వాదం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సంగెం, మే 13 : పోలింగ్ బూత్‌లో ఓటేస్తూ సెల్‌ఫోన్‌లో ఫొటో తీసి వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. మండలంలోని ఎల్గూర్‌స్టేషన్ పోలింగ్‌కేంద్రం 211లో ఎల్గూర్‌స్టేషన్ గేట్ తండాకు చెందిన ఓ యువకుడు ఓటేస్తూ వీవీ ప్యాడ్‌లో వచ్చే స్లిప్(కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య)ను ఫొటో తీసి కాంగ్రెస్ పార్టీ గ్రూపులో పోస్ట్ చేశాడు. అది కాస్త మండలంలో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. దీంతో బీఆర్ఎస్ నాయకులు సెక్టోరల్ అధికారికి ఫిర్యాదు చేశారు. స్పందించకపోవడంతో అధికారి సాయిరాజ్‌తో వాగ్వాదానికి దిగారు. అనంతరం రవీందర్ పోలింగ్ కేంద్రానికి చేరుకుని సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఎన్నికల విధుల్లో బాలురు

రాయపర్తి, మే 13 : పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పలువురు మైనర్లు కనిపించారు. రాయపర్తి మండలంలోని 39 గ్రామ పంచాయతీల పరిధిలో 52 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, గేట్ల వద్ద 9వ తరగతి విద్యార్థులు (మైనర్లు) గేట్ల వద్ద వలంటీర్లుగా పనిచేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చూసీచూడనట్లుగా వెళ్లిపోయారు.

మైనర్‌తో ఓట్లు.. అధికారికి ఫిర్యాదు

దామెర, మే 13 : మండలంలోని దుర్గంపేట 113వ పోలింగ్ స్టేషన్‌లో వృద్ధులు, వికలాంగుల ఓట్లను ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి బాలుడితో వేయించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎంపీటీసీ గండు రామకృష్ణ సెక్టోరల్ అధికారి సత్యనారాయణకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఎంపీటీసీ ఇచ్చిన ఫిర్యాదును ఎన్నికల ఉన్నత అధికారులకు నివేదిస్తామని సెక్టోరల్ అధికారి తెలిపారు.

ధర్నా చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

ఓటుకు డబ్బులు ఇవ్వలేదని ఆందోళన

ఖిలావరంగల్, మే 13: డబ్బులు పంపిణీ చేయలేదని ఖిలావరంగల్‌లో ఓటర్లు ఆందోళన చేశారు. గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్‌లోని పడమర కోట దళిత కాలనీలో అంబేద్కర్ కమ్యూనిటీ హాలు ఎదుట ధర్నా చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన తమకు ఇతర పార్టీల నాయకులు డబ్బులు ఇవ్వరని, అయితే కాంగ్రెస్ పార్టీ పంపిణీ చేసే డబ్బులను డివిజన్‌లోని కొంత మంది నాయకులు తమ సొంతానికి వాడుకొని ముఖం చాటేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.